విష జ్వరాలతో విలవిల





వేములపాడు ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందుతున్న చిన్నారులు

- ఆర్ఎంపీల వద్ద రోగుల కిటకిట
- రోజు రోజుకు పెరుగుతున్న జ్వరపీడితులు
- పట్టించుకోని వైద్య ఆరోగ్య శాఖాధికారులు

హనుమంతునిపాడు:

మండలంలో విష జ్వరాలతో ప్రజలు విలవిలాడిపోతున్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంతో దోమలు విజృంభించి వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామాల్లో రోజు రోజుకు జ్వర పీడితులు పెరిగిపోతున్నారు. దీంతో ప్రజలు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. చిన్నా పెద్దా లేకుండా జ్వరాలు విజృంభించడంతో ఉదయం 8 గంటల నుంచే ఆర్ఎంపీల వద్దకు పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారు. వేములపాడులో ఉన్న ఆర్ఎంపీల చిన్న పిల్లల ఆస్పత్రిలు రూములో పట్టక ఇరుకు వరండాలో బల్లలు, మంచాలపై వైద్య సేవలందిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ఆర్ఎంపీలు వేలకు వేలు గుంజుతున్నారు. ఆర్ఎంపీల వద్దకు వెళితే తక్కువ తక్కువ రూ.2 వేల వరకు ఖర్చవుతుందని ప్రజలు వాపోతున్నారు. సచివాలయల పరిధిలో ఉన్న ఉప ఆరోగ్యకేంద్రాలో పనిచేసే ఎంఎల్‌హెచ్‌పీలు సక్రమంగా వైద్య సేవలు అందించడం లేదని గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉపకేంద్రాల్లో డెంగీ, టైఫాయిడ్, సుగర్, బీపీ రక్త పరీక్షలు చేయడం లేదంటున్నారు. ఉపకేంద్రాల పరిధిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశాలు 12 గంటలైతే కనిపించడం లేదని చెబుతున్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే ఎంఎల్‌హెచ్‌పీలు సాయంత్రం 4 గంటల వరకు ఉండాలి. కానీ మధ్యాహ్నం 2 గంటల తరువాత తలుపులు వేసి వెళ్లిపోతుండటంతో అక్కడకు వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. నిరుపేద కుటుంబాలు వేలకు వేలు చెల్లించలేక కష్టాలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రూములో స్థలంలేక ఇరుకు వరండాలో చికిత్స తీసుకుంటున్న రోగులు

దుర్గమ్మ తల్లి నమోస్తుతే..!



సీఎస్‌పురంలో విశిష్ట అలంకరణలో రాచూరి పెద్దమ్మ మూల విగ్రహమూర్తి



బాలాత్రిపుర సుందరిదేవిగా వాసవీ మాత ఉత్సవమూర్తి



నందన మారెళ్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు



పాకల శివాలయంలో బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణలో..

- వైభవంగా దసరా బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ఆలయాల్లో కళ్యాణోత్సవాలు, ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: దసరా బ్రహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంతో పాటు, మండలంలోని పలు ఆలయాల్లో శరన్నవ రాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమాలు జరిగాయి. గార్లపేట రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవాలు, గరుడాళ్వార పూజలు ఎంతో నియమ నిష్ఠలతో జరిగాయి. కనక దుర్గమ్మ గుడి, అంకాళమ్మ గుడి, సాయిబాబా దేవస్థానంలో విశిష్ట పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం చేశారు. దేవాంగ నగర్ వద్ద ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో గణపతి పూజ, గణపతి హోమం, గుడి చండీహోమం, సామూహిక కుంకుమార్చన పూజలు చేశారు. మండలంలోని నందన మారెళ్లలోని బాలకోటేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు పెనుబాకుల రామ కృష్ణ శర్మ పంతులు ఆధ్వర్యంలో చండీ రుద్రహోమం, అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, విశిష్ట పూజలు చేశారు.

సింగరాయకొండ: మండలంలోని అన్ని దేవాలయాల్లో గురువారం దసరాశరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. పాకల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

పీసీపల్లి: దేవీ శరన్నవాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని పెదయిర్లపాడులోని 1116 శివలింగాల శైవక్షేత్రం మల్లేశ్వర స్వామి భ్రమరాంబికాదేవి బాల త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.



పెదయిర్లపాడులో బాలా త్రిపుర సుందరీ దేవిగా



విశిష్ట అలంకరణలో శ్రీమహాలక్ష్మి అమ్మవారు



కనిగిరి వెంకటేశ్వర స్వామి గుడిలో కళ్యాణోత్సవాలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా త్రిముఖ దుర్గాదేవి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామివారికి విశిష్టపూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం చండీ హోమం నిర్వహించారు. ఈసందర్భంగా దుర్గాదేవి మొదటిరోజు బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఎస్సై ఆర్.సుమన్ పాల్గొని పూజలు నిర్వహించారు. అదేవిధంగా సీఎస్‌పురంలోని కామాక్షీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో కామాక్షీ అమ్మవారి పంచలోహ విగ్రహమూర్తికి అభిషేకం నిర్వహించారు. అదేవిధంగా రాచూరి పెద్దమ్మ ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు.

పామూరు: దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పామూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంతో పాటు మహాలక్ష్మమ్మ, సాయిబాబా, మదన వేణుగోపాల స్వామి, వరదరాజస్వామి, వల్లీ భుజంగేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. శరన్నవరాత్రి వేడుకల ప్రారంభం సందర్భంగా అర్చకులు రాయప్రోలు తులసీనాథ్, రాఘవ సుమంత్‌శర్మలు వేదమంత్రాల నడుమ మహాగణపతి హోమం నిర్వహించారు. వాసవీకన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారు బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయిబాబా ఆలయంలో సాయినాథునికి ప్రత్యేక అలంకరణ చేశారు. దేవస్థాన చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు, శేగు కృష్ణయ్య, దరిశి మస్తాన్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

టంగుటూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వల్లూరమ్మ తల్లి గురువారం బాల త్రిపుర సుందరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి బి.రమేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

బూచేపల్లి ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షునిగా ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. బూచేపల్లి కుటుంబం అంటే సామాజిక సేవకు, దాతృత్వానికి మారుపేరుగా కొనియాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు బైపాస్‌రోడ్డులోని వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయంలో బూచేపల్లి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కొండయ్య భౌతికకాయానికి దద్దాల నివాళి



కొండయ్య భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ చాకిరాల పంచాయతీ నాయకుడు, ఎంపీపీ ప్రకాశం సోదరుడు దంతులూరి కొండయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. కొండయ్య భౌతికకాయాన్ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. కొండయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకట రత్నం, గొబ్బిళ్ల శ్రీను, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, ఈర్ల శ్రీను, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులే గుర్తించాలి

హనుమంతునిపాడు: ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే పనులు ప్రజల ఆమోదంతోనే గ్రామాభివృద్ధికి ఉపయోగ పడే పనులు గుర్తించి చేయాలని ఎంపీడీఓ ఎం రంగసుబ్బరాయుడు అన్నారు. మండలంలోని హనుమంతునిపాడు, నందనవనం, మాజీపురం, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజల ఆమోదంతోనే పనులు గుర్తించి ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, కార్యదర్శులు, షరీఫ్, బ్రహ్మాచారీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓగా జగదీష్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న జగదీష్

మర్రిపూడి: ఎంపీడీఓగా ఎస్ జగదీష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అర్ధవీడు మండలంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేసిన సుదీపా బాపట్ల జిల్లా చుండూరుకు బదిలీపై వెళ్లారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



కాలువను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్‌గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్‌గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని శివనగర్ కాలనీలో ఆయన పర్యటించారు. స్థానికులు పలు సమస్యలను చైర్మన్‌కు విన్నవించారు. తక్షణ చర్యగా పూడిక తీతలు, చెట్ల తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. శానిటరీ సెక్రటరీ ఎస్‌కే రహంతుల్లా, రాజా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పడిపోతున్న లో గ్రేడ్ పొగాకు ధరలు

కొండపి(సింగరాయకొండ): స్థానిక ఒకటో వేలం కేంద్రంలో లో గ్రేడ్ పొగాకు ధరలు రోజు రోజుకు పడిపోతున్నాయి. గత 25 రోజుల వ్యవధిలో లో గ్రేడ్ ధరలు కేజీ రూ.75 వరకు పడిపోయాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం నిర్వహించిన వేలంలో చతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రప్పడియ, నెన్నూరుపాడు, నేతివారిపాలెం, రామచంద్రాపురం, కట్టవారిపాలెం, నర్సింగోలు గ్రామాలకు చెందిన రైతులు 1234 బేళ్లను వేలానికి తీసుకురాగా అందులో 884 బేళ్లను కొనుగోలు చేసి 350 బేల్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.130, సరాసరి రూ.216.03 పలికింది. వేలంలో 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పొన్నలూరు: రైతులు కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మలాకుమారి అన్నారు. మండలంలోని కోటపాడు, చెరుకూరు, చెన్నిపాడు, విప్పగుంట గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లరేగడి భూముల్లో కంది పంటను సాగుచేసిన రైతులు వేపుగా పెరిగిన కంది పైరు చిగురు కొమ్మలను తుంచివేయాలన్నారు. ఏఓ పూర్ణచంద్రరావు, పశువైద్యాధికారి శివరామకృష్ణ, వీఏఏ మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని వెలగపూడి పంచాయతీ కార్యాలయంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వ్యవసాయాధికారి స్వర్ణలత విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. అనంతవరం సర్పంచ్ శ్రీనివాసరాజు, ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వెలగపూడి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయకులు లింగారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మత్స్యశాఖ సహాయకులు సోమేశ్వరరావు, గోవర్ధన్, నాగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): ప్రకృతి వ్యవసాయం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని నేతివారిపాలెం, కట్టవారిపాలెంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఉద్యానవనశాఖాధికారి ప్రత్యూష, ఎంపీఏఓ సుజాత, వీఏఏలు వెంకటనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: కంది పంటకు ఆశించే కుచ్చు తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ అన్నారు. మండలంలోని తంగెళ్ల, అయ్యపురాజుపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తుంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంట సస్యరక్షణ గురించి రైతులతో మాట్లాడారు. కృష్ణమోహన్, సీయస్వంత్, సిబ్బంది పాల్గొన్నారు.



కోటపాడులో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ నిర్మలాకుమారి

పీసీపల్లి: రైతులంతా తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి షారుక్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లి రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. సర్పంచ్ మల్లికార్జున, మార్కెట్ యార్డు సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రైతులు తప్పకుండా తమ పంట పొలాలను ఈ కేవైసీ చేయించుకోవాలని వ్యవసాయాధికారి పి.జోత్స్నాదేవి అన్నారు. మండలంలోని చీర్లదిన్నె, బల్లిపల్లి పంచాయతిల్లోని గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి అంజలీభాయి, ఎంపీఏఓ సత్యప్రసాద్, వ్యవసాయ సహాయకులు ఎస్‌కే హబీబ్ జిలానీ, బత్తుల వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: విత్తనశుద్ధితోనే తెగుళ్ల నివారణ అవుతుందని ఏఓ కె.రమణ అన్నారు. మండలంలోని లింగంగుంట్ల, వేములపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. వేరుశనగ, వరి, పండ్ల తోటల సాగు, నిమ్మ తోటలు పరిశీలించారు. విత్తనశుద్ధి, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. వీఏఏలు ఏడుకొండలు, శెట్టి మహాలక్ష్మి, రబ్బాని, రైతులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై నాగమల్లేశ్వరరావు

హనుమంతునిపాడు: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై మాధవరావు హెచ్చరించారు. కంభం, కనిగిరి, రహదారి అడ్డరోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు అరికట్టేందుకు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

టంగుటూరు: వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక బొమ్మల సెంటర్‌లో గురువారం ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా ధ్రువపత్రాలు వెంట తీసుకు రావాలని సూచించారు.

సమయపాలన పాటించాలి

సీఎస్‌పురం(పామూరు): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్లు విధిగా సమయ పాలన పాటించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం అన్నారు. మండలంలోని ఆరెపాలెం, వెంగనగుంట, ఆశంవారిపల్లె, పెద గోగులపల్లి, గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం సూపర్‌వైజర్ కృపావరం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, హాజరుపట్టీలను పరిశీలించారు. కేంద్రానికి వచ్చే పిల్లల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. టీచర్లు టి.అరుణ, యస్.సుభాషిణి, జి.వెంకటలక్ష్మి, ఎం మమత ఉన్నారు.



రికార్డులు తనిఖీచేస్తున్న సూపర్‌వైజర్ కృపావరం

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని ఐసీఆర్పీ సుజాత అన్నారు. మండలంలోని కందులూరు రైతు సాధికారిక సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో దశపర్ని కషాయం తయారీని చూయించారు. ఇది అన్ని రకాల పంటలలో పురుగులు, తెగులు నివారణలో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఎస్ వెంకట్రావు యూనిట్ ఇన్‌చార్జ్ విజయలక్ష్మి, ఐసీఆర్పీలు సుజాత, త్రివేణి, మరియమ్మ హరిత, జోత్స్న, శృతి, రైతులు పాల్గొన్నారు.



దశ పర్ని కషాయాన్ని తయారు చేస్తున్న ఐసీఆర్పీలు

సమాచారహక్కు చట్టంపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ రాధ

సీఎస్‌పురం(పామూరు): సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ షేక్.ఖాదర్‌బీ, వ్యవసాయాధికారి కంచం రాధ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశహాలులో గురువారం సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్‌డీ సుందరరామయ్య, ఏపీఎం లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఎస్.పద్మావతి, ఉపసర్పంచ్ నరసయ్య, బొబ్బూరి రమేష్, వీఆర్‌ఓలు, వీఏఏలు పాల్గొన్నారు.

యువత చేతుల్లో దేశ భవిష్యత్

కొండపి(సింగరాయకొండ): దేశ భవిష్యత్ యువతపై ఆధారపడి ఉందని తహసీల్దార్ పి.మురళి అన్నారు. స్థానిక చాణక్య జూనియర్ కళాశాలలో ఎన్నికల సరళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుంచి 17 ఏళ్ల లోపు విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై పూర్తి చైతన్యం కల్పించడానికి స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, కొండపి వీఆర్‌ఓ సుశీల, చాణక్య కళాశాల కరస్పాండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మురళి

రేపు మండల సమావేశం

జరుగుమల్లి(సింగరాయకొండ): మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 5వ తేదీ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపిక రేపు

కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లా సబ్ జూనియర్ బాల, బాలికల బాస్కెట్ బాల్ జట్లు ఎంపిక ఈ నెల 5వ తేదీన కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు పీడీ టి.సుబ్బారావు తెలిపారు. సాయంత్రం 2 గంటల నుంచి ఎంపికలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన బాల, బాలికలు ఎంపికై నట్లు పాల్గొనాలన్నారు. ఎంపికైన జట్లు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. 1వ తేదీ జనవరి 2011లో పుట్టిన వారు ఈ ఎంపికలకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9866126955, 9849429839 నంబర్లను సంప్రదించాలన్నారు.

స్కానింగ్ సెంటర్ల తనిఖీ

కందుకూరు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.ప్రయంవద పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను గురువారం తనిఖీ చేశారు. కోటిరెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, సంకల్ప హాస్పిటల్, అజ్మల్ నర్సింగ్ హోమ్, ప్రగతి, డాక్టర్ ధన్యాసి మాలకొండయ్య హాస్పిటల్, ప్రశాంతి నర్సింగ్ హోమ్‌లోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పుట్టబోయేది ఆడ, మగ అని అడగకూడదని వివరించారు. పీసీపీఎన్‌డీటీ 1994 చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవిరిపై కఠిన చర్యలు తప్పని తెలిపారు. రికార్డులను పరిశీలించి ప్రతి నెలా స్కానింగ్ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి ప్రతి నెలా 2వ తేదీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికార కార్యాలయానికి నివేదికలు పంపించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పీసీపల్లి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ మంజుల అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం ఆశావర్కర్ల సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.